గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డిమరియు
గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్ .

.సి.ఎమ్.ఏ.నెం.335/2016

తీర్పు:( గౌరవనీయ *న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి ద్వారా వెలువరించబడినది.)*

రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ వద్ద, తేది.13-08-2015నాటి ఎ.ఓ.పి.నెం.777/2011, ఉత్తర్వు మరియు డిక్రీ, దాని వలన ఎ.ఎ. నెం.2/2010లో తేది.03-07-2011 నాటి మధ్యవర్తిత్వ పరిష్కారములో కలుగచేసుకొనుటకు నిరాకరించెను, దానికి వ్యతిరేకంగా ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేయబడినది.

కేసు విచారణ సందర్భములో, న్యాయస్థానము చేసిన సూచనపై, ఇరు కక్షిదారులు, న్యాయస్థాన వెలుపల పరిష్కారము కొరకు అవకాశన్ని అన్వేషించినారు.దీని ప్రకారంగా, కక్షిదారులు ఏకాభిప్రాయంనకు వచ్చినారు.

ఆయా కక్షిదారుల తరపున హాజరైన, విద్యావంతులు న్యాయవాదులు శ్రీ.పి.జగన్ మోహన్ రెడ్డి మరియు శ్రీ. దామోదర్ ముద్రాలు, కక్షిదారుల మధ్య కుదిరిన పరిష్కారము ప్రకారం, ప్రతివాది నెం.1 యొక్క క్లెయిమ్ ప్రకారం,పూర్తయిన మరియు ఆఖరి పరిష్కారముగా ఈ క్రింది కాల పట్టిక ప్రకారం,రూ.4,65,55,450/-లు చెల్లించుటకు అప్పీలుదారుడు అంగీకరించెనని, నివేదించెను :

(1) రూ.50 లక్షలు ఈ రోజున చెల్లించవలెను;

(2) నేటినుండి మొదలు పెట్టి 45 రోజున రూ. 1.75 కోట్లు చెల్లించవలెను; మరియు

(3) అప్పీలుదారు రూ.1.75 కోట్లు చెల్లించిన తేది మొదలు పెట్టి 45వ రోజున రూ.2.40 కోట్లు చెల్లించవలెను.

పైన అంగీకరించినట్లుగా, ఏ ఒక్క వాయిదా చెల్లించుటలోనూ అప్పీలుదారుడు విఫలమైన సందర్భములో, అప్పీలు కొట్టివేయబడుతుందని అప్పీలుదారుని విద్యావంతులైన న్యాయవాది కూడా అంగీకరించెను.

పైన నమోదు చేయబడినట్లు, కక్షిదారుల మధ్య పరిష్కారము ప్రకారం, పైన

సొమ్మును చెల్లించిన మీదట, తన కక్షిదారుడు, తనకనుకూలంగా జారీయైన మధ్యవర్తిత్వపు పరిష్కారము క్రింద, అప్పీలుదారుని పై ఎటువంటి హక్కును కోరడనియు, మొదటి ప్రతివాది యొక్క విద్యావంతుడైన న్యాయవాది కూడా అంగీకరించెను.

పైన చెప్పబడిన పరిష్కారము, ఆ ప్రకారంగా రికార్డులో ఉంచబడినది మరియు, ఆ షరతుల ప్రకారంగా సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించ బడినది.

సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడిన ఫలితంగా మధ్యంతర ఉపశమనము కొరకు అప్పీలుదారు దాఖలు చేసిన సి.ఎమ్.ఏ.ఎమ్.పి.నెం.677/2016 నిష్ఫలమైందిగా పరిష్కరించబడినది.

*న్యాయమూర్తి,సి.వి.నాగార్జున రెడ్డి*

*న్యాయమూర్తి జి.శ్యామ్ ప్రసాద్*

*07 సెప్టెంబర్, 2016*